నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Residential Plot 2250 Sq. yards for Sale in Prime Residential Area at Near SRR College, Jagityal Road, Karimnagar Town. Ph: 9703544199.
NT-319319

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+వైలీ సపోర్ట్ (@ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

బిల్డింగ్ అమ్మబడును

★కరీంనగర్‌లోని కొత్త యాస్వాడ హరిహర రోడ్ నెంబర్.2 గ్రౌండ్ ఫ్లోర్ ఓపెన్ ఫస్ట్ ఫ్లోర్ 2BHK ఉత్తరం ఫేసింగ్. 30 ఫీట్ రోడ్డు. గల బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ సెల్: 9848034203.
NTK-317328

డాక్యుమెంట్ పోయినది

★తొగరు దేవయ్య S/o భూమయ్య, H.No. 4-79, 2-1-2024 రోజున దమ్మన్నపేట నుండి మేడిపల్లికి బైక్‌పై వెళ్లుతుండగా నాయొక్క భూమి డాక్యుమెంట్ నెం. 3434/2009 గలది పోయినది. దొరికిన వారు సంప్ర॥ 99592 89675.
NTK-316879

NAME CHANGE

★VASAM MUKTHAVALI , W/O. VASAM PRAVEEN , H.No. 6-8-44/1, Subhashnagar, Sircilla Town Rajanna Sircilla Dist T.S. my surname as changed VADDEPALLY MUKTHAVALI W/O VASAM PRAVEEN.
NTK-317627

CHANGE OF NAME

★I, YENUGANTI SHUDHESHNA, D/o. Yenuganti Baburam, R/o. 4-1-460, Adarsha Nagar, Korutla Dist., Jagtiyal, TS. Changed My Name as YENUGANTI SUDHESHNA, D/o. Yenuganti Baburam.
NT-319335

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సుబాభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం
200 /- మాత్రమే
ఫూ ఎక్స్‌ట్రా లైనుకి
50 /- మాత్రమే
3+1 ఫ్రీ
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కరీంనగర్‌లోని పద్మనాయక కల్యాణ మండపంలో గోదారంగనాథుల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

వావిలాలపల్లి రామాలయంలో..



హుజూరాబాద్‌టౌన్: పట్టణంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో..

వైభవంగా గోదారంగనాథుల కల్యాణం

- తిలకించి పులకించిన భక్తులు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కమాన్‌చౌరస్తా/కరీంనగర్ రూరల్/హుజూరాబాద్‌టౌన్/ గంగాధర/ తిమ్మాపూర్/ మానకొండూర్ రూరల్, జనవరి 13: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని పలు ఆలయాల్లో శనివారం గోదాదేవీ రంగనాథుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. నగరంలోని భగత్‌నగర్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు-అపర్ణ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై గోదారంగనాథుల కల్యాణం జరిపించారు. స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలో భక్తులకు, అయ్యప్ప దీక్షా పరులకు మేయర్ సునీల్ రావు దంపతులు అన్నదానం చేశారు. వేడుకల్లో అర్చకుడు శ్రీనివాస శర్మ, భక్తులు పాల్గొన్నారు. సప్తగిరికాలనీ కోదండరామాలయంలో అర్చకుడు రామాచార్యులు ఆధ్వర్యంలో గోదారంగనాథుల కల్యాణం నేత్రపర్వంగా జరిపించారు. ఆలయ చైర్మన్ గౌతమరావు, కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. 42వ డివిజన్‌లోని వావిలాలపల్లి రామాలయంలో గోదారంగనాథుల కల్యాణాన్ని వేద పండితుడు డాక్టర్ కలకుంట్ల వరప్రసాదాచార్యులు వైభవంగా జరిపించారు. స్వామి వారికి కార్పొరేటర్ మేచినేని వనజ-అశోక్ రావు పట్టు వస్త్రాలు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బీవీ రావు తలంబ్రాలు సమర్పించారు. ఇక్కడ ఆలయ కమిటీ అధ్యక్షుడు మేచినేని అశోక్ రావు, కోశాధికారి సిరికొండ వెంకటేశం, ఎం పవన్ రావు, ప్రవీణ్ రావు, రమ్యకృష్ణ, రవీందర్ రావు, డాక్టర్ సంజీవ్ రావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, పద్మనాయక కల్యాణ మండపంలో పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో గోదా రంగనాథుల కల్యాణం నిర్వహించారు. వేడుకల్లో సంఘం బాధ్యులు పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్‌లోని వేణుగోపాల స్వామి ఆలయంలో అర్చకుడు మధుసూదనాచార్యులు ఆధ్వర్యంలో గోదాదేవీ రంగనాథుల కల్యాణం జరిపించారు. ఆలయ కమిటీ సభ్యులు కల్లెపల్లి సరళ-అశోక్, మాజీ ఉపసర్పంచ్ కోరుకంటి వేణుమాధవ్ రావు, సాయిని తిరుపతి, బుర్ర హరీశ్ గౌడ్, తిరుపతి, శ్రీనివాస్, ఎస్ తిరుపతి, రమేశ్‌గౌడ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, హుజూరాబాద్ పట్టణంలోని సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో గోదా రంగనాథస్వామి కల్యాణ విశేషాలను వేద పండితులు మాధవాచార్యులు, నికిల్ ఆచార్యులు, శ్రీధరాచార్యులు, రామాచార్యులు, సందీప్, సంహిత్ ఆచార్యులు భక్తులకు ఆసక్తికరంగా వివరించారు. గంగాధర మండలం మధురానగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీకోదండ సీతారామస్వామి ఆలయంలో శ్రీగోదా రంగనాయకస్వామి కల్యాణాన్ని నిర్వహించగా, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఇక్కడ సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, సర్పంచ్ వేముల లావణ్యాఅంజి, ఆలయ కమిటీ చైర్మన్ వొడ్నాల రాజిరెడ్డి, నాయకులు సత్తు కనకయ్య, పుల్కం గంగన్న, రామిడి రాజిరెడ్డి, బట్టు లక్ష్మీనారాయణ, పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి మహేందర్, తోట కరుణాకర్, పెంచాల చందు, ఆలయ పూజారి కూర్మాచలం పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు. రామడుగు మండలం వెలిచాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గోదాదేవీ రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వీర్ల ప్రభాకర్ రావు, సర్పంచ్ వీర్ల సరోజన, రామడుగు సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, మాజీ జడ్పీటీసీ కవిత, మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీ కాలనీలో గల శ్రీ తాపాల లక్ష్మీనృసింహస్వామివారి ఆలయంలో శ్రీ గోదారంగనాథ స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం ఆలయ ప్రధాన అర్చకుడు తిరునగర్ వెంకటాద్రి స్వామి బృందం మంత్రోచ్చారణల మధ్య జరుగగా, ఎంపీపీ కేతిరెడ్డి వనితాదేవేందర్‌రెడ్డితో పాటు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి కేతిరెడ్డి ఎల్లారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మానకొండూర్ మండలం కొండపల్కల గ్రామంలోని శ్రీరామాలయంలో అర్చకుడు నమిలికొండ రఘురామాచార్యులు ఆధ్వర్యంలో శ్రీగోదారంగనాథుల కల్యాణాన్ని నిర్వహించారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో మేయర్ సునీల్ రావు దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకుడు

తిమ్మాపూర్: ఎల్ఎండీ కాలనీలోని తాపాల లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో..

చొప్పదండి : వెలిచాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..

గంగాధర: మధురానగర్‌లో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

అయ్యప్ప స్వాముల ఉదారత

హుజూరాబాద్‌టౌన్, జనవరి13: హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన దొనికెన పూర్ణచందర్ గౌడ్, కాట్రపల్లి గ్రామానికి చెందిన కాసగోని శ్రీనివాస్‌గౌడ్ కేరళలోని శబరిమల వద్ద అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తూ ఉదారత చాటుకున్నారు. గత నెల 6న హైదరాబాద్ నుంచి పాదయాత్రగా బయలు దేరి 11వ తేదీన శబరిమల అయ్యప్పస్వామి సన్నిధికి చేరుకున్నారు. తెలుగు రాష్ట్రాల స్వాముల కోసం సువర్ణభూమి మహా పాదయాత్ర బృందంతో కలిసి ఎరుమేలి నుంచి పంబ వెళ్లే దారిలో నిలకల్‌కి నాలుగు కిలో మీటర్ల దూరంలో శని, ఆది, సోమవారాల్లో అన్నదానం చేస్తున్నట్లు వారు తెలిపారు.

ముగ్గుల పోటీలు

విద్యానగర్/కమాన్‌చౌరస్తా, జనవరి 13: సంక్రాంతిని పురస్కరించుకొని అంజనాద్రికాలనీ వెల్ఫేర్ సొసైటీ భగత్‌నగర్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేయర్ సునీల్‌రావు హాజరై పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు భర్కత్‌అలీ, చొప్పరి జయశ్రీ, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, రాముగౌడ్ పాల్గొన్నారు. రేకుర్తిలోని శాతవాహన వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్పొరేటర్లు సుధగోని మాధవీకృష్ణాగౌడ్, ఎదుల రాజశేఖర్ హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కాలనీ అధ్యక్షుడు కస్తూరి మదన్‌మోహన్, ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి అజయ్‌కుమార్, కోశాధికారి వెంకట్‌సాయి రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు. అలాగే, మహాత్మా జ్యోతిబా పూలే మైదానంలో ధరణి ఫౌండేషన్, ఎస్‌కే అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేయర్ సునీల్ రావు హాజరై విజేతలకు నగదు బహుమతి అందజేశారు.

చొప్పదండి, జనవరి13: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలకేంద్రంలో శనివారం విప్రో సంతూర్, పైడ మహేశ్ సూపర్‌మార్కెట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహంగా సాగాయి. మహిళలు, చిన్నారులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ ఉపేంద్రాచారి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం నాయకులు కటకం మల్లికార్జున్, బొల్లం సాంబమూర్తి, కొత్తపల్లి లక్ష్మణ్‌బాబు, నలుమాచు సుధాకర్, గౌడసంఘం అధ్యక్షుడు పెరుమండ్ల గంగయ్య, విప్రో కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు చెక్కులు అందజేస్తున్న మేయర్ సునీల్‌రావు, పోటీల నిర్వాహకులు



రేకుర్తిలో ముగ్గును పరిశీలిస్తున్న కార్పొరేటర్లు మాధవీకృష్ణాగౌడ్, రాజశేఖర్

గడపగడపకూ రాములోరి అక్షింతలు

సైదాపూర్/ గంగాధర/ రామడుగు (చొప్పదండి)/వీణవంక/చిగురుమామిడి, జనవరి 13: శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో రాములోరి అక్షింతల ఊరేగింపు, పంపిణీ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సైదాపూర్ మండలకేంద్రంలోని వెన్నెపల్లి-సైదాపూర్ గ్రామాల్లో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఊరేగించగా, భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచులు కొండ గణేశ్, చంద శ్రీనివాస్, ఎంపీటీసీ జంపాల సంతోష్, నాయకులు కనుకుంట్ల విజయ్‌కుమార్, కూతురు విద్యాసాగర్‌రెడ్డి, పోలోజు రాజు, నెల్లి శ్రీనివాస్, ఖైర శ్రీనివాస్, విప్లవ్, సాగర్, భక్తులు పాల్గొన్నారు. గంగాధర మండలం కోట్లనర్సింహులపల్లిలో శ్రీరాముడి అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ తోట కవితామల్లారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. రామడుగు మండలంలోని షానగర్‌లో ఇంటింటా అక్షింతలను పంపిణీ చేశారు. వీణవంక మండలం వల్భాపూర్ శివాలయంలో శ్రీరాముడి అక్షింతలకు ప్రత్యేక పూజలు చేసి, శోభాయాత్ర నిర్వహించారు. చిగురుమామిడి మండలం రేకొండ, పెద్దమ్మపల్లి, బండారుపల్లిలో ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలను అందజేశారు. నిర్వాహకులు పిట్టల రజిత, పిట్టల అంబయ్య, దొడ్ల రమణారెడ్డి, దొడ్ల గోపాల్ రెడ్డి, మొగిలి బొందయ్య, సొసైటీ రాములు, బండారి వనిత, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: బండారి పల్లెలో రాములోరి అక్షింతలు అందజేస్తున్న సర్పంచ్ రజిత

కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక అవార్డు

కమాన్‌చౌరస్తా, జనవరి 13 : సేవా రంగంలో పేరొందిన అంతర్జాతీయ లయన్స్‌లో 20 ఏండ్లుగా నిస్వార్థ, సమాజహిత కార్యక్రమాలతో సేవలందిస్తున్న శాతవాహన లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యుడు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి ప్రతిష్టాత్మక 'మైల్ స్టోన్ చెవరాన్ అవార్డు' అందుకున్నారు. పలు రంగాల్లో ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి, అంతర్జాతీయ లయన్స్ సంస్థ అధ్యక్షురాలు లయన్ డాక్టర్ పట్టీహిల్ ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ మేరకు 'మైల్ స్టోన్ చెవరాన్ అవార్డు'ను జిల్లా గవర్నర్ లయన్ రాజి రెడ్డి అందజేసి అభినందించారు.

అవార్డు అందుకుంటున్న మధుసూదన్ రెడ్డి

జంక్షన్ ఏర్పాటు పరిశీలన

మానకొండూర్ రూరల్, జనవరి 13: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని సదాశివపల్లి స్టేజీ వద్ద జంక్షన్ (చౌరస్తా) ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం మున్సిపల్ కమిషనర్, రోడ్డు భవనాల శాఖ అధికారులతో కలిసి సదాశివపల్లి స్టేజీ వద్ద జంక్షన్ ఏర్పాటు స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఇప్పటికే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న దృష్ట్యా వీలైనంత త్వరగా జంక్షన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ మున్సిపల్ అధికారులు, సదాశివపల్లి గ్రామస్తులు ఉన్నారు.

సమ్మక్క జాతర వేలం 17న

శంకరపట్నం, జనవరి 13: కేశవపట్నం సమ్మక్క-సారలమ్మ జాతరలో వివిధ వస్తువుల విక్రయాలకు ఈ నెల 17న టెండర్ కమ్ వేలం నిర్వహిస్తున్నట్లు ఈవో మారుతీరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 16, 17వ తేదీల్లో ఉదయం 11 గంటలకు రూ. 100 చెల్లించి టెండర్ ఫాం పొందవచ్చని పేర్కొన్నారు.

పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

కమాన్‌చౌరస్తా, జనవరి 13: నగరంలోని ఫిలిం భవన్‌లో భవానీ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో లేదాళ్ల రాజేశ్వరరావు రచించిన 'అమ్మకు ఓ జత చెప్పులు కొనాలి' పుస్తక పరిచయ సభ నిర్వహించారు. పుస్తకాన్ని తెలుగు విశ్వవిద్యాలయ సాహిత్య పురస్కార గ్రహీత డాక్టర్ కాంచనపల్లి గోవర్ధనరాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అన్నవరం దేవేందర్, సంగనభట్ల చిన్న రామకిష్టయ్య, గోపగాని రవీందర్, నూటెంకి రవీంద్ర, ధాస్యం సేనాధిపతి, అన్నాడి గజేందర్ రెడ్డి, వైరాగ్యం ప్రభాకర్, తడికొప్పుల కుమారస్వామి, సత్యనారాయణరెడ్డి, రాము, గాజోజు నాగభూషణం, కూకట్ల తిరుపతి, కేఎస్ అనంతాచార్య, ఖాలీద్, సీవీ కుమార్, దామరకుంట శంకరయ్య, యుగంధర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రంగారావు, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

గన్నేరువరం, జనవరి13: యువకులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు గూడెల్లి ఆంజనేయులు సూచించారు. శనివారం గుండ్లపల్లిలో యువకులకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత సమాజానికి ఉపయోగకరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు చింతల రవి తదితరులు పాల్గొన్నారు.

'గొర్రెలు పంపిణీ చేయాలి'

గంగాధర, జనవరి 13: రాష్ట్రంలో గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని కురుమ యువ చైతన్య సమితి మండలాధ్యక్షుడు సాయిళ్ల సంతోష్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం గొల్ల కురుమల ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 7,850 మంది గొల్ల కురుమలు డీడీలు కట్టారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వారికి సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేయాలని కోరారు.

21న విజ్ కిడ్ టాలెంట్ రివార్డు టెస్ట్

కమాన్‌చౌరస్తా, జనవరి 13: జిల్లా కేంద్రంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 5 నుంచి పదో తరగతి విద్యార్థులకు ఈ నెల 21న 'విజ్ కిడ్ టాలెంట్ రివార్డు టెస్ట్' నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ప్రతి తరగతి నుంచి ప్రతిభ చూపిన ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి రూ.2,40,000 నగదు పారితోషికం ఇస్తామని పేర్కొన్నారు. వివరాలకు సెల్ నంబర్ 81062 92424లో సంప్రదించాలని సూచించారు.

ఎల్‌వోసీ అందజేత

ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

శంకరపట్నం, జనవరి 13: అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మహిళకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎల్‌వోసీ అందజేశారు. కొత్తగట్టు గ్రామానికి చెందిన తనుకు విజయలక్ష్మి అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతుండగా, శనివారం డాక్టర్ కవ్వంపల్లి హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించారు. అనంతరం వైద్య ఖర్చుల కోసం ఆమె భర్త నారాయణకు రూ. 1.50 లక్షల ఎల్‌వోసీ అందజేశారు. ఇక్కడ మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి ఉన్నారు.

నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయాలి

మహిపాల్‌రావు

గంగాధర, జనవరి 13: మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్‌కు వెంటనే నీటిని విడుదల చేసి పంటలు ఎండిపోకుండా కాపాడాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు శనివారం ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సాగు సమయానికి నీటిని విడుదల చేయడంతో రైతులు సాఫీగా పంటలు వేసుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇప్పటి వరకు రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు. అలాగే వరదకాలువకు నీటిని విడుదల చేసి బూరుగుపల్లి చెరువును నింపాలన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ పూర్తి

చిగురుమామిడి, జనవరి 13: మండలంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయిందని ఎంపీడీవో నర్సయ్య శనివారం తెలిపారు. మండలంలోని 17 గ్రామపంచాయతీలకుగానూ 14,140 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు.

పతంగుల పంపిణీ

హౌసింగ్‌బోర్డుకాలనీ, జనవరి 13: నగరంలో భారత జాగృతి యువత జిల్లా అధ్యక్షుడు ఉయ్యాల విష్ణువర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో పతంగులు పంపిణీ చేశారు. వెంకటేశ్, పవన్, తేజ, మున్నా, అభిరామ్, ఆపిల్, హర్షిత్ సాయి, నందకిశోర్, అభి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ బంగారు స్వామి, తదితరులు

కమాన్‌చౌరస్తా, జనవరి 13: టీఎస్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను రెనే హాస్పిటల్ అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారు స్వామి శనివారం ఆవిష్కరించారు. ఇక్కడ టీఎస్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కాలువ లక్ష్మణ్, బండ నర్సింహారెడ్డి, పాలోజీ రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెడ్డి సీతారాంరెడ్డి, బొడ్డు కృష్ణ, అన్నాడి లక్ష్మీరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గోపు శ్రీనివాస్ రెడ్డి, హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉమ్మా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నాయకులు రవి, మిరాజొద్దీన్, కాంతయ్య, సురేందర్ రెడ్డి, నాగభూషణం, యూసుఫొద్దీన్, సత్యనారాయణ, శ్రీనివాస్, నరేశ్, కృష్ణారెడ్డి, అరవింద్ బాబు, ప్రఫుల్ పాల్గొన్నారు.

జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, జనవరి 13: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఇంటింటా ప్రచారం చేయడంలో భాగంగా ఈనెల 19న నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించే సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ పిలుపునిచ్చారు. సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు ముకుందరెడ్డి, వాసుదేవారెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

కలెక్టరేట్, జనవరి 13: బాలల హక్కులు పరిరక్షించడం అందరి బాధ్యత అని బాలల హక్కుల పరిరక్షణ సమితి అధికారి శాంత పేర్కొన్నారు. నగరంలోని పలు డివిజన్లలో శనివారం బస్తీ బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేశారు. ఆయా చోట్ల ఆమె మాట్లాడుతూ, పేద కుటుంబాలు బతుకుదెరువు కోసం తమ పిల్లలను బాలకార్మికులుగా మార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

వికసిత్ భారత సంకల్ప్ యాత్ర

సైదాపూర్, జనవరి13: దుద్దనపల్లిలో వికసిత్ భారత సంకల్ప్ యాత్రలో భాగంగా శనివారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ యుగేంధర్‌రెడ్డి, ఎంపీటీసీ చాడ చైతన్య, ఎంపీడీవో పద్మావతి, ఎస్‌బీఐ మేనేజర్ అంజనేయులు, ఎంపీడీవో సురేందర్, ఏఈవో రజినీకాంత్‌తో పాటు పలువురు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇసుక దందా నిర్వహిస్తే చర్యలు

గన్నేరువరం, జనవరి 13: ఇసుక దందా నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తిమ్మాపూర్ రూరల్ సీఐ స్వామి హెచ్చరించారు. శనివారం గుండ్లపల్లి శివారులో అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపులను ఎస్ఐ చందా నరసింహారావుతో కలిసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుండ్లపల్లి గ్రామ శివారులో పలుచోట్ల అక్రమంగా ఇసుక నిల్వ చేసి రాత్రి వేళలో సిద్దిపేట, హైదరాబాద్‌కు తరలిస్తున్నారని తమకు సమాచారం ఉందన్నారు. స్వాధీనం చేసుకున్న ఇసుక డంపులను రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

పోలీసు సేవలపై అవగాహన

హుజూరాబాద్‌టౌన్, జనవరి 13: ప్రజలకు పోలీసులు అందించే సేవలు, ప్రజల విధులు, హక్కులపై స్థానిక బస్టాండ్‌లో బ్లూ కోల్ట్స్ పోలీసులు అవగాహన కల్పించారు. తమ చుట్టు పక్కల ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, బ్లూ కోల్ట్స్ పోలీసులు పాషా, మొండయ్య పాల్గొన్నారు.

FORM NO. 29
PROCLAMATION OF SALE (ORDER XX1 RULE 66)
IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT JUDGE AT KARIMNAGAR
E P No. [54] OF 2020 IN ARB No.[130] OF 2017
Between:- M/s. SHRIRAM CITY UNION FINANCE LTD. ....Petitioner/DHR
And
BANDARI LAXMA REDDY and Other's ....Respondents/JDRs
To
The Nazir of the court

Notice is hereby given that, Under Rule 64 of Order XXI of the code of Civil Procedure Code, 1908 an order has been passed by this Hon'ble court for the sale of the attached property mentioned in the annexed schedule in satisfaction of the claim of decree holder in the suit mentioned in the margin, amounting with costs and interest up to date of sale of the sum of.

[I.P No.54 of 2020 decided by the court of Prl Dist Judge, Karimnagar in which Shriram city Union Finance are the Petitioner and BANDAR